

## ఖమ్మం ఎంపీ సీటు అడిగే హక్కు

# నాకే ఉంది

### ఎంపీ టికెట్ అంశంపై రేణుకా చౌదరి కీలక వ్యాఖ్యలు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



**ఖమ్మం ఎంపీ టికెట్** అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి. హైకమాండ్ వద్ద ఖమ్మం ఎంపీ టికెట్ అడిగే హక్కు తనకే ఉందన్నారు. ఖమ్మం పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసే హక్కు తనకు మాత్రమే ఉందని, ఆ సీటును అధిష్టానం వద్ద అడిగే హక్కు నాదేనని ఖమ్మం మాజీ ఎంపీ, మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ తరపున ఖమ్మం ఎంపీ స్థానం నుంచి పోటీ చేసే ఆశావహుల సంఖ్య మిగతా 2లో..

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
శుక్రవారం 19, జనవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ




## ఎన్నికల ముందు బీజేపీ

# శ్రీరామ జపం

- ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ ఎజెండా
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

పదేళ్ళపాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు బీజేపీ శ్రీరామజపం చేస్తున్నదని కొత్తగూడెం శాసన సభ్యులు, సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. గడిచిన పదిహేను రోజులుగా రామజపం చేస్తూ ప్రజలను మోసపుచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని దేశ ప్రజలు ఎట్టిపరిస్థితులలోను బీజేపీకి అవకాశం ఇవ్వబోరని ఆయన స్పష్టం చేశారు. భారత కమ్యూనిస్టుపార్టీ ఖమ్మం మిగతా 2లో..

## అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి

# మంత్రి పదవి ఇవ్వాలి

- ఖమ్మం జిల్లా యూనిట్ ఆఫ్ మాల డిమాండ్



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలో యూనిటీ ఆఫ్ మాల, తెలంగాణ జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో అద్దంకి దయాకర్ కు ఎమ్మెల్సీ సీటు నిరాకరించినందుకుగాను యూనిటీ ఆఫ్ మాల జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు అధ్యక్షతన జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హెచ్ ఆర్.సి.సి.ఐ ఖమ్మం జిల్లా చైర్మన్ చిలకబత్తిని కనకయ్య మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ నాయకుడు తెలంగాణ ఉద్యమ సారధి నాటి తెలంగాణ ఉద్యమ రూపకర్తల్లో ముఖ్యులు కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి తెలంగాణ ఆకాంక్షలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన ఘన వాక్చతుర్యం కలిగిన నిమ్మనజాతి ఏకైక కాంగ్రెస్ నాయకుడు ప్రశ్నించే గొంతుక ప్రజల మనిషి ప్రతిపక్ష పార్టీ మిగతా 2లో..



## తమ్మినేనికి మంత్రి పొంగులేటి పరామర్శ

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

లంగ్స్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను పరామర్శించిన తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించి త్వరగా కోలుకునేలా కృషి చేయాలని డాక్టర్లకు సూచించారు. పొంగులేటి వెంట మువ్వా విజయబాబు తదితరులున్నారు.

## ఖమ్మం ఎంపీ సీటు అడిగే హక్కు
# నాకే ఉంది

(మొదటిపేజీ తరువాయి..)

నానాటికి పెరుగుతున్న నేపథ్యంలో గురువారం ఖమ్మం వచ్చిన ఆమె జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీని తెలంగాణ నుంచి పోటీ చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ కోరుతుందన్నారు. అయితే ఆమె ఖమ్మం నుంచి పోటీ చేస్తే తొలిత సంతోషించేది తానేనని పేర్కొన్నారు.

తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ నిర్ణయమే శిరోధార్యమని స్పష్టం చేశారు. సోనియా గాంధీ నిర్ణయం వెలువడే వరకు ఎవరు అభ్యర్థి కారని తెలిపారు. అయోధ్యలో రాముడిని భారతీయ జనతా పార్టీ రాజకీయం కోసం వాడుకుంటుందని రేణుక విమర్శించారు. దేవాలయం పూర్తి కాకుండా ప్రతిష్ఠ చేస్తున్న తీరు చాలా బాధాకరమన్నారు. ప్రధాని మోదీ మూర?ంగా స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం రామాలయ నిర్మాణాన్ని వాడుకుంటున్నారని దుయ్యబట్టారు. ఇది సిగ్గుచేటు అన్నారు. భద్రాచలం రామయ్యను గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. భద్రాద్రి రామాలయ సమస్యలు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన మొదలైందని, రాబోయే 20 ఏళ్లపాటు సీఎంగా రేవంత్ రెడ్డి కొనసాగుతారని ఆమె జోస్యం చెప్పారు. బస్సుల్లో ఇప్పుడు మగవారి కంటే ఆడవాళ్లే ఎక్కువగా ప్రయాణిస్తున్నారని, తాను కూడా భవిష్యత్ లో బస్సుల్లో ప్రయాణిస్తానని రేణుక పేర్కొన్నారు.

**నా జోస్యం నిజమైంది..**

గతంలో ఖమ్మంలో మంత్రిగా పని చేసిన పువ్వాడ అజయ్ కుమార్ రాజకీయంగా తుడిచిపెట్టుకుపోతాడని తాను గతంలోనే చెప్పానని గుర్తు చేశారు. నేను చెప్పినట్లుగానే ఖమ్మంలో అజయ్ రాజకీయం ముగిసిందన్నారు. ఖమ్మంలో ఇప్పుడు స్వేచ్ఛపూరిత వాతావరణం కనిపిస్తుందని తెలిపారు. ప్రజలు మనో ధైర్యంతో జీవిస్తున్నారన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లోను ఇవే ఫలితాలు రానున్నాయని రేణుక పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య మీదే ఈ ప్రభుత్వం ఏర్పడిందని, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. ఖమ్మంలో మాజీ మంత్రి ఎన్ని కేసులు పెట్టినా తట్టుకొని నిలబడ్డందుకు ముస్తఫాను రేణుక ప్రత్యేకంగా అభినందించారు. నియంతృత్వానికి, అక్రమాలకు, నిర్బంధాలకు వ్యతిరేకంగా పని చేసిన నా కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడుకోవడం నా భాధ్యత అని పేర్కొన్నారు.

## ఎన్నికల ముందు బీజేపీ
# శ్రీరామ జపం

(మొదటిపేజీ తరువాయి..)

జిల్లా సమితి సమావేశం గురువారం స్థానిక గిరిప్రసాద్భవన్లో శింగు నర్సింహారావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ దేశంలో ఉన్న పేద, మధ్యతరగతి ప్రజలకు సంబంధించి ఏ ఒక్క సానుకూలం నిర్ణయం తీసుకోని బీజేపీ మతాన్ని ఎరగా చూపి లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నదని, ఇప్పటికే లౌకిక వాదానికి తూట్లు పొడిచిందని బీజేపీ తీరుతో ప్రజా స్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. హిందూమత పీఠాధిపతులు రామలయంలో రాముని ప్రతిష్టకు సంబంధించి భిన్న అభిప్రాయాలు వెలుబుచ్చినా ఎన్నికల నోటిఫికేషన్ దృష్టిలో ఉంచుకొని బీజేపీ తొందరపడుతుందన్నారు. బీజేపీ తర్వాత అతి పెద్ద పార్టీగా ఉండి ప్రత్యామ్నాయ శక్తిగా ఉన్న కాంగ్రెస్ కలుపుకొని పోయే ధోరణిలో వ్యవహరించక పోతే మరోసారి నష్టం జరుగుతుందన్నారు. మూడు రాష్ట్రాలలో బీజేపీ పై వ్యతిరేకత ఉన్న బీజేపీ వ్యతిరేక పార్టీలను ఐక్యం చేయడంలో కాంగ్రెస్ విఫలం చెందినందునే బీజేపీ గెలిచిందని కూనంనేని తెలిపారు. రాజస్థాన్లో సి.పి.ఎం.కు రెండు స్థానాలున్నప్పటికీ కలుపుకొని పోలేదని, చత్తీస్గడ్లో సి.పి.ఐతో పొత్తు లేకపోవడం కారణంగా కాంగ్రెస్ 15 స్థానాలలో ఓటమి చవిచూసిందని ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటమి లక్ష్యంగా ప్రాంతీయ, జాతీయ పార్టీలకు తగు ప్రాతినిధ్యం కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తే బీజేపీ ఓటమి తథ్యమన్నారు. రాష్ట్రంలో ఎన్నికల తరువాత ఓటమి చెందిన బి. ఆర్.ఎస్. తొందరపడుతుందని కూనంనేని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు ఓట్లు వేశారని కనీస సమయం ఇవ్వకుండా విమర్శించడం సరైన రాజకీయ వైఖరి కాదన్నారు. కాంగ్రెస్ పై ప్రజలు ఎన్నో ఆశలతో అధికారాన్ని అప్పగించారని, అందుకనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించాలన్నారు. ఆరు గ్యారంటీలతో పాటు పాలనా సంబంధమైన నిర్ణయాలు తీసుకోవడంలో సరైన రీతిలో వ్యవహరించాలని కూనంనేని కోరారు. పార్టీ విస్తరణ, ఐలోపతేం లక్ష్యంగా కార్యాచరణ రూపొందించాలని ఆయన కోరారు. స్థానిక సంస్థలు పార్లమెంట్ ఎన్నికలు తదితర విషయాలలో పార్టీనిర్ణయాల కనుగుణంగా కార్యకర్తలు వ్యవహించాలని ఆయన కోరారు. ఈసమావేశంలో సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి
# మంత్రి పదవి ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి..)

కాంగ్రెస్ తరపున దీటైన సమాధానం ఇచ్చిన విజ్ఞుడు అద్దంకి దయాకర్ అని అంటూ దయాకర్‌కి ఎమ్మెల్సీ సీటు డిక్లరేషన్ చేసిన తర్వాత కొందరు కుట్రతో రద్దు చేపిస్తున్నట్లు అర్థం అవుతుంది అన్నారు. బి.జె.పి.నుంచి రాకముందే కొందరికి సీట్లు రిజర్వు చేశారు. అందులో మనవారు, ఆదిపత్య కులం వారు ఉన్నారు. అర్హతలేని వారికి ఇచ్చిన అవకాశం నిత్యం పార్టీ కోసం పనిచేసిన దయాకర్ ని ఇంత దారుణంగా అవమానించటం తగదు. అసలు ప్రకటించకుండా ఉన్నా బాగుండేది. కాంగ్రెస్ ఈ రాష్ట్రంలో ఎవరికో భయపడుతుంది. ఎవరో ధనవంతులు, బలవంతులు, బెదిరింపు గాండ్లు, జంపింగ్ జిలానీలు, కాంగ్రెస్ అధిష్టానం కు తలనొప్పిగా మారివుంటారు. 10 ఏండ్ల తర్వాత ప్రజల్లో వచ్చిన మార్పుతో గెలిచారు తప్ప, గెలిచిన వారి గొప్పదనం కాదు. అయినా గత బుద్ధి మారలేదు . ఈ కుట్ర రాజకీయాలు కొనసాగిస్తే మళ్లీ మార్పుకోసం ప్రజలు ఆలోచిత్తారు తప్పదు . మార్పే జరిగితే కాంగ్రెస్ కారణాలు చెప్పుకునే అవకాశం కూడా కోల్పోతుంది . దీపం ఉన్నప్పుడే ఇల్లు సరిదిద్దుకోవాలని అన్నారు . కలతలే కాంగ్రెస్ పార్టీకి శాపాలుగా వెంటాడుతున్నాయి అని ఈత బోధ చేశారు . జాతీయ మాల మానాడు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డి కొప్పుల ఆనంద్ రావు మాట్లాడుతూ ఈ కుట్ర రాజకీయాలు నాశనం చెయ్యటానికి



బహుజన ఐక్యత ఒక్కటే రక్ష . ఓటును కాపాడుకునే సూత్రం అందరూ పాటించాలి మరో మార్గం కనిపించటం లేదు ఆలోచిద్దాం అని అన్నారు . యూనిట్ ఆఫ్ మాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాగటి మధు మాట్లాడుతూ కోమటిరెడ్డి ల బెదిరింపుల వల్ల ఇది జరిగి ఉంటుంది అని శాసనసభలో జరిగే ఓటింగ్లో మేము అద్దంకి దయాకర్ కి ఓటు వేయను అని కాంగ్రెస్ అధిష్టానానికి చెప్పి ఉండవచ్చు అని అన్నారు . యూనిటీ ఆఫ్ మాల జిల్లా కార్యదర్శి గుమ్మడి కనకరాజు మాట్లాడుతూ డాక్టర్ అద్దంకి దయాకర్ ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అధిష్టానం టికెట్ నిరాకరించి , మరొకరికి అవకాశం కల్పించిన పెద్ద మనసుతో పార్టీ గెలుపు కోసం నిరంతరం పనిచేసినారు . గత పది సంవత్సరాలుగా పార్టీలు మారకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి తో పాటు అనేక బహిరంగ సభలలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎనలేని కృషి చేసినారు అని ఈ సందర్భంగా గుమ్మడి కనకరాజు గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో యూనిట్ ఆఫ్ మాల జిల్లా స్టీరింగ్ సభ్యులు గులగట్టు ఎల్లయ్య , కొరివి దయానంద్ , తెలంగాణ జాతీయ మాల మహానాడు జిల్లా కార్యదర్శి ఉండేటి శ్రీను, యూనిటీ ఆఫ్ మాల జిల్లా నాయకులు చింతమల్ల సుందర్రావు, నల్లపు రమేష్, ఎజ్జు ఏలియా, పులి కంటి కిరణ్, రాము లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## విలేకరి సంపసాల వెంకటేశ్వర్లును పరామర్శించిన
# జీవన్‌లాల్ యువసేన నాయకులు

- **ఫోన్‌లో పరామర్శించిన జీవన్ లాల్ రాష్ట్ర ఇన్కమ్ అధికారి**

కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి

గార్ల మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఆంధ్ర జ్యోతి దిన పత్రిక విలేకరి సంపసాల వెంకటేశ్వర్లు ఇటీవల కాలుకు గాయం కావడంతో సమాచారం తెలుసుకున్న జీవన్ లాల్ యువసేన నాయకులు, అయిన అజ్మీర వీరన్న, బండారి కృష్ణ సంపసాల నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగినది. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్ర ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్ గారికి ఈ విషయాన్ని తెలపడంతో ఫోన్ లో వెంటనే జీవన్ లాల్ సంపసాలతో మాట్లాడి ధైర్యం కల్పించారు. యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని సమాజ అభివృద్ధి మరియు మంచి, చెడులను, బయటకు వెలికి తీయుటకు ఎల్ల వేళలా పనిచేయాలని జీవన్ లాల్ కోరారు. పరామర్శించిన వారిలో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వర్క్‌లకు నిధులు కేటాయించాలి

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రావూరి వెంకట్రామయ్య

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి**

గార్లరాంపురం బ్రిడ్జికి నిధులు కేటాయించి, రాంపురం వద్ద పాకాల వీటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు కి కృషి చేయాలని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రావూరి వెంకట్రామయ్య నేతృత్వంలో బుధవారం మరిపెడలో డోర్నకల్ ఎమ్మెల్యే డా"రామచందర్ నాయక్ ను కలిసి విన్నవించారు. మండలంలో పెండింగ్ లో ఉన్న పాకాల ఏటి పై చెక్ డ్యాం తో పాటు జీవంజిపల్లి



నుంచి డోర్నకల్ మండలం లోని దుబ్బతండా వరకు రోడ్డుని నిర్మిస్తే గార్ల ,డోర్నకల్ మండలం మధ్య మార్గం సుగుమవుతుంది. ఎన్నో ఏళ్ళు గా దుబ్బతండా ప్రజలు గండి, జీవంజిపల్లి మీద రాకపోకలు సాగిస్తున్నారు. దుబ్బతండ తో పాటు పది తండాల ప్రజలు గతం లో ఎన్నోసార్లు దుబ్బ తండా ప్రజలు గార్ల ,జీవంజిపల్లి మీద గా రోడ్డు వేస్తే అన్నివిధాల సదుపాయాలు అందుబాటు లో ఉంటాయి. ఎన్నో సార్లు వినతి పత్రాలు గత ప్రభుత్వ ఎమ్మెల్యే కి ఇచ్చారని పేర్కొన్నారు . పెండింగ్ లో ఉన్న సమస్యలపై నిధులు మంజూరు చేయవలసింది గా వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేలను కలిసిన వారిలో రావూరి మోహన్ రావు తదితరులు ఉన్నారు.



## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై జీనత్ కుమార్‌ని సన్మానించిన విలేఖరులు

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి**

గార్ల మండలం స్థానిక పోలీస్ స్టేషన్ కి బదిలీ పై విచ్చేసిన గార్ల నూతన ఎస్సై ఎన్. జీనత్ కుమార్ నీ స్థానిక విలేఖరులు కలిసి సన్మానించారు ఈ కార్యక్రమం లో వల్లపుదాసు వేంకటేశ్వర్లు, (కెరటం దిన పత్రిక) గద్దపాటి నరసింహ రావు (ప్రజా జ్యోతి దినపత్రిక) రావు బాసిపంగు పవన్ కుమార్ (సామాజిక తెలంగాణ దిన పత్రిక) విలేఖరులు కలిసి శాలువా కప్పి సన్మానిచి శు భాకాంక్షలు తెలిపినారు.



## తనుష్ కుమార్, సృజనలకు మల్లు నందిని ఆశీర్వాదం

**మధిర, కెరటం న్యూస్**

ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో టి టి డి ఫంక్షన్ హాల్లో గురువారం మధిర పట్టణ వాసి తూములూరి ఉపేంద్ర కుమారుడు తూములూరి తనుష్ కుమార్, సృజనల నిశ్చితార్థ ఫంక్షన్ కు హాజరై త్వరలో కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్క గారు మరియు ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి. మధిర ఎంపీపీ మెండం లలిత.మాజీ మార్కెట్ చైర్మన్ రంగా హనుమంతరావు మధిర మున్సిపల్ కౌన్సిలర్ కోన ధని కుమార్ మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు మండల నాయకులు మొండితోక సుధాకర్ రంగ శ్రీనివాసరావు అనుములు కృష్ణారావు ఐలూరి రంగారెడ్డి బొల్లెద్దు రాజేందర్ పిల్లి రాహుల్ వనిజ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు.

## తేరాల రామారావుకు నివాళులు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఛాంబర్ ఆఫ్ కామర్స్ దాల్ మిల్ శాఖ మాజీ అధ్యక్షులు సీనియర్ సభ్యులు, పెద్దలు తేరాల రామారావు (80) శివైక్యం చెందినారు. గురువారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ అధ్యక్షులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం, ఉపాధ్యక్షులు సోమ నరసింహారావు (జీవై.నరేష్), సహాయ కార్యదర్శి మన్నెం కృష్ణయ్య, సెంట్రల్ ఈసీ సభ్యులు కైలాసపు వేణుగోపాల రావు, విడాల శ్రీనివాసరావు, సభ్యులు కల్వకుంట్ల గోపాలరావు వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి తెలియజేశారు.





## ఎన్టీఆర్‌కు మధిరలో ఘన నివాళులు

**మధిర, కెరటం న్యూస్**

మధిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆఫీసు లో టౌన్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు శేఖర్ బాబు విచ్చేశారు. వారు మాట్లాడుతూ రాజకీయం అంటే పరిపాలన అంటే తెలుగుదేశం పార్టీ కిముందు తర్వాత అని చెప్పుకోవాల్సి ఉందని, ఎస్సీ ఎస్టీ బీసీ అట్టడుగు వర్గాల రాజకీయ చైతన్యం కల్పించింది తెలుగుదేశం అని, కిలో బియ్యం రెండు రూపాయలు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పక్కా గృహాలు,చేనేత కార్మికులకు ఉపాధి కల్పన కొరకు జనతా వస్త్రాలు, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, మాండలిక పరిపాలన విధానం, ప్రజల వద్దకు పాలన, యువతకు విద్యావంతులకు రాజకీయ ప్రవేశం కల్పించిన ఘనత, తెలుగువారి ఆత్మగౌరవాణి నలుచెరుగుల చాటిన ఘనత అన్న ఎన్టీఆర్ దేని అన్నారు. అనంతరం పార్టీ ఆఫీస్, జిలుగుమాడు, ఎన్టీఆర్ సర్కిల్, అంబేద్కర్ సెంటర్ లలో గల విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంగాల రామకోటి, మేడేపల్లి రాణి, మైనీడి జగన్ మోహన్ రావు, వంకాయలపాటి నాగేశ్వరరావు,వాసిరెడ్డి ప్రకాశరావు, గడ్డం రమేష్ ,గద్దల ప్రకాష్ రావు, మేడ వెంకటేశ్వరావు, చావా శివాజీ, వాసిరెడ్డి నాగేశ్వరరావు, వట్టి కొండ నాగేశ్వరరావు, వేల్పుల కొండ,బెల్లంకొండ రామకోటయ్య,మన్నేపల్లి రత్నకుమారి, కోనేరు రాణి, పాశం రామనాథం, ఎలమంచిలి శివ, అనుమోలు సతీష్, వాసిరెడ్డి ఉపేంద్ర ,వాసిరెడ్డి ఈశ్వరరావు, నాగులవంచ శ్రీనివాసరావు, చట్టు వెంకటేశ్వర్లు, చేకూరి రవి మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## నేషనల్ ఎస్‌జీఎఫ్ అండర్-14 కబడ్డీ పోటీలకు ఎంపికైన కృష్ణాపురం విద్యార్థిని హనీ

**మధిర, కెరటం న్యూస్**

మధిర మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన బొండాల హనీ నేషనల్ ఎస్ జీ ఎఫ్ అండర్- 14 కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం తెలియజేశారు. టీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్ దానవాయిగూడెం (ఖమ్మం) నందు 9 వ తరగతి చదువు తున్న బి.హనీ (దెందుకూరు ఏఎన్ ఎం అరుణ కుమార్తె) జనగామలో నిర్వహించిన స్టేట్ మీట్ కబడ్డీ టోర్నమెంట్లో అండర్- 14 లో ప్రతిభను కనపర్చి జట్టు విజయానికి కృషిచేసి జాతీయస్థాయిలో అండర్- 14 కబడ్డీ పోటీలలో పాల్గొనేందుకు స్థానాన్ని పొందిన హనీకి పాఠశాల యాజమాన్యం, గ్రామస్తులు మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. నేషనల్ స్థాయిలో నిర్వహించే కబడ్డీ పోటీల్లో కూడా విజయాన్ని సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

### మైనారిటీ పాఠశాల బాలికలు-1 నందు

## అడ్మిషన్లు ప్రారంభం

**రఘునాథ పాలెం, కెరటం న్యూస్**

రఘునాథపాలెంలోని తెలంగాణ మైనారిటీ గురు కుల పాఠశాల బాలికలు -1 నందు వచ్చే విద్యా సంవత్సరానికి (2024-2025) 5వ తరగతిలో ప్రవే శానికి మైనారిటీ మరియు నాన్ మైనారిటీ విద్యార్థినులు 6 నుండి 8వ తరగతుల్లో ప్రవేశానికి మైనారిటీ విద్యార్థినులు ఈ నెల18 నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఆన్ లైన్ లో వెబ్ సైట్ లో టిఎంఆర్ఐఐఎస్ మొబైల్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పాఠశాల ప్రిన్సిపల్ స్వాతి తెలిపారు.



# ఎన్టీఆర్‌కు ఘన నివాళులు



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖమ్మం నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ కూరపాటి వెంకటేశ్వర్లు వారు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగు తెలుగు జాతి ఉన్నంతవరకు ప్రజల గుండెల్లో మమేకమైన వ్యక్తి పేద ప్రజల ఆశాజ్యోతి శ్రీ రామారావు అన్నారు . రాబోయే రోజుల్లో ఆయన ఆశల కోసం పనిచేస్తామని ఈరోజు అన్ని పార్టీల నాయకులు ఆయన్ని గౌరవంగా ఆరాధిస్తున్నందుకు మన నాయకులు అందరూ గర్వపడి ఆయన ఆశయాల కోసం అడుగులు వేయాలని కోరారు . అనంతరం ఖమ్మం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించి కాల్వఒడ్డు శ్రీనివాస నగర్ ప్రధాన కూడలిలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పార్లమెంటు ప్రధాన కార్యదర్శి గుత్తా సీతయ్య , ఖమ్మం నగర అధ్యక్షులు వడ్డే%శీ%.విజయ్ , విజయ్ , ప్యారిస్ వెంకన్న , గుండె పిన్ని నాగేశ్వరావు , సానబోయిన శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర కార్యదర్శి నా గండ్ల మురళి, కంది బండ నరసింహారావు, మేకల సత్యవతి, నల్లమల్ల రంజిత్, మునగపాటి సంపత్, తాళ్లూరి శ్రీనివాసరావు, తలపనేని జయరాం, పల్సం వెంకటేశ్వర్లు, పెద్దినేని రామారావు, నల్లమల్ల శ్రీనివాస్, ఎర్రం జేమ్స్, తాడిశెట్టి స్వాతి, రంగిశెట్టి





మంగమ్మ, సౌలం లావణ్య, రూన్సీ, ఎస్ కెమెరా, ఎస్కే జానీ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి అండగా సిపిఎం

కెరటం న్యూస్ జనవరి 18 దుమ్ముగూడెం:

మండల పరిధి మారాయిగూడెం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో జరిగిన అగ్ని పమాదంలో తన ఇంటి తో పాటు సర్వం కోల్పోయిన కారం రామకృష్ణ కుటుంబానికి సిపిఎం పార్టీ దుమ్ముగూడెం మండల కమిటీ అండగా నిలిచింది కారం రామకృష్ణ కి చెందిన ఇల్లు అగ్ని ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ దుమ్ముగూడెం మండల కార్యదర్శి గురువారం అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించి అగ్ని ప్రమాదం జరిగిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు అగ్ని ప్రమాదంలో రేయింబవళ్లు కష్టపడి పండించిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధం ఈయన ప్రత్తిని పరిశీలించారు అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కారం రామకృష్ణ కుటుంబానికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తుందని ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు ఆ కుటుంబానికి నిత్యవసర



సరుకులు 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు అగ్ని ప్రమాద విషయాన్ని కారం పుల్లయ్య ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు ఐదు లక్షల అరకు ఉంటుందని అన్నారు, నీ ప్రమాద బాధిత కుటుంబానికి ప్రభుత్వం పక్కా ఇల్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి తోడం తిరుపతిరావు, కారం కోమరయ్య, చిన్నబి, అర్జున్, రమణ శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజేత



కెరటం న్యూస్ జనవరి 18 దుమ్ముగూడెం:

మండల పరిధి మారాయి గూడెం గ్రామం లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం సంబంవించి కారం రామకృష్ణ దితోపాటు సర్వం కోల్పోగా బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ బృందం గురువారం పరామర్శించి ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించింది. ఆ కుటుంబానికి నిత్య అవసర వస్తువులు అందించింది. ఈ కార్యక్రమం లో అధ్యక్ష కార్యదర్శులు అన్నే సత్యనారాయణ మూర్తి, కణితి రాముడు, ఎం పి పి రేసు లక్ష్మి, ఉపాధ్యక్షులు తునికి కామేశ్వరరావు, అప్పక వీర్రాజు, సీనియర్ నాయకుడు కొత్తూరి,సీతారామారావు, మడకం వీరభద్రమ్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.



# తార్యకు నివాళులు

రఘునాథ పాలెం, కెరటం న్యూస్

ఖమ్మం నియోజకవర్గం రఘునాథ పాలెం మండలం పంగిడి గ్రామానికి చెందిన మూడు తార్య ఇటీవల మరణించారు. గురువారం తార్య పెద్ద ఖర్మ కు హాజరు అయి వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించిన ఖమ్మం నగర అధ్యక్షుడు పీసీసీ మెంబర్ మహమ్మద్ జావిద్ అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, మైనారిటీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రబ్బానీ, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్, నూనవత్ హరి సింగ్, రజాబెల్లి, భూక్యా శ్యామ్‌లాల్, భద్రజీ పాల్గొన్నారు.



# శెట్టిని పరామర్శించిన మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు అన్న సుధాకర్ అనారోగ్యం కారణంగా ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ దృష్ట్యా మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ కేంద్ర నాయకురాలు రేణుక చౌదరి తన అనుచరులతో కలిసి గురువారం సాయంత్రం రంగా రావు నివాసానికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు, మృతికి దారితీసిన కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ కేంద్ర మంత్రి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, జిల్లా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, కాంగ్రెస్ నాయకులు ధారావత్ రామ్మూర్తి నాయక్, వడ్డెబోయిన నరసింహారావు, కట్ట రంగారావు, దీపక్ చౌదరి, నున్న రామకృష్ణ, ముస్తఫా తదితరులున్నారు.

# తమ్మినేనిని పరామర్శించేందుకు హైదరాబాద్‌కు సీపీఎం బృందం

ఖమ్మం, జనవరి 18:

హైదరాబాద్ ఎ.ఐ.జి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ను పరామర్శించేందుకు ఖమ్మం జిల్లా సిపిఎం పార్టీ బృందం గురువారం హైదరాబాద్ వెళ్ళారు. కుటుంబ సభ్యులను కలిసి తమ్మినేని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మనోధ్యైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, వై విక్రమ్, జిల్లా కమిటి సభ్యులు మాదినేని రమేష్, మడుపల్లి గోపాలరావులు వున్నారు.







# అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**- యువత చదువుపై శ్రద్ధతో వృద్ధిలోకి రావాలి ఎన్నికల్లో ప్రజా తీర్పును గౌరవిస్తాం..**

**- పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి**





**నేలకొండపల్లి:** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రజలందరూ ముందుకు తీసుకెళ్లాలని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని ముజ్జుగూడెం గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ బాబా సహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ముజ్జుగూడెం గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమ న్నారు. అంబేద్కర్ దళిత నాయకుడు మాత్రమే కాదని అన్ని కులాలు వర్గాల ప్రజల ఆరాధ్యుడన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా దేశవ్యాప్తంగా దళిత గిరిజన అట్టడుగు బడుగు బలహీన వర్గాల యువత ప్రజలు అభివృద్ధి ఫలాలను అనుభవిస్తున్నా రన్నారు. దేశ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. నేటి యువత చదువుపై శ్రద్ధతో ప్రతి ఒక్కరు వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా తీర్పును గౌరవిస్తామని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని అధికారంలో ఉన్నా లేకపోయినా నిత్యం జనంలో ఉండడమే, జనం సమస్యల కోసం పనిచేయడమే తన లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో యువత ప్రజలంతా రాజకీయాలకతీతంగా ఐక్యంగా ఉండాలన్నారు. తాను కొట్లాటలు, గొడవలకు వ్యతిరేకమని గ్రామాలలో చిన్న చిన్న రాజకీయ వైరుధ్యాలు ఉన్న వాటిని స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రోత్సహించకుండా అందరినీ ఐక్యం చేసి అభివృద్ధిలో భాగస్వాములయ్యేలా పెద్ద మనసుతో వ్యవహరించాలన్నారు. అలా కాకుండా తమ పార్టీ కార్యకర్తల విషయంలో బెదిరింపులకు పాల్పడుతూ ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. ప్రజలందరినీ సమాన భావంతో చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్ ఉన్నం బహ్మయ్య, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నాచేపల్లి, పైనంపల్లి సొసైటీ చైర్మన్లు తన్నీరు సత్యనారాయణ, నాగుబండి శ్రీనివాసరావు, యాతాకుల భాస్కర్, ఎంపీటీసీ శీలం వెంకటలక్ష్మి, ఎన్నబోయిన శ్రీను, మరికంటి రేణుబాబు, కోటి సైదారెడ్డి, రాయపూడి నవీన్, గొలుసు రవి, మాదాసు ఆదామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**కెరటం న్యూస్ జనవరి 18 దుమ్ముగూడెం:** తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కీ"శే"అఖండ భారత రత్న,విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు 28.వ.వర్ధంతి వేడుకలను దుమ్ముగూడెం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు రే సందర్భంగా మండల కేంద్రం లక్ష్మీ నగరం సెంటర్లో తెలుగు దేశం పార్టీ పతాకాన్ని దుమ్ముగూడెం మండల అధ్యక్షులు కొమరం దామోదర రావు ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భూలోకంలో నీరు,నిప్పు, గాలి, ఆకాశం, భూమాత ఉన్నంత వరకు నందమూరి పేరు చిరస్థాయిగా ఉంటుందని, పేద వర్గాలకు రాజకీయ అవకాశం ఇచ్చిన మహామనిషి ఎన్టీఆర్ అని కొనియాడారు. అనంతరం ములకపాడు ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో నాయకులు కెల్లా వేణుగోపాల్,,నల్లూరి వీర్రాజు,,కొత్తూరి ప్రవీణ్,, నల్లూరి మహేష్, శ్రీ నివాస్,,ఏనిక జగపతి,,పూనెం భద్రయ్య, శ్యామల రాఘవయ్య,,కల్లూరి శివ పాల్గొన్నారు.

# విద్యాశాఖలో అనవసర డిప్యూటేషన్లను రద్దు చేయాలి

**- ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కలెక్టర్కు వింత పత్రం అందజేత**

**కెరటం న్యూస్ జనవరి 18 దుమ్ముగూడెం:** భద్రాచలం ఐటిడిఏ పరిధి చర్ల దుమ్ముగూడెం మండలాలలో విద్యాశాఖలో అనవసరపు డిప్యూటేషన్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్తులు ఆధ్వర్యంలో జిల్లా డివిజన్ నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి గురువారం వినతి పత్రం అందజేశారు. భద్రాచలం నియోజవర్గ పరిధిలో గల చర్ల దుమ్ముగూడెం మండలాలలో వివిధ గ్రామంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను విద్యాశాఖ అధికారులు డి ఈ వో కి అనుకులం ఉన్న వారికి పైరవీలతో డిప్యూటేషన్ ఆర్డర్ లు ఇచ్చి ఏజెన్సీ ప్రాంత అనేక పాఠశాలలలో పిల్లలకి చదువులు చెప్పకుండ అన్యాయం చేస్తున్నారని వారు ఆరోపించారు చర్ల మండలం కుదునూరు కాంప్లెక్స్ బూర్గుపాడు పాఠశాలలో. పనిచేస్తున్న ఎ ఎస్ నాగలక్ష్మి మారుమూల ప్రాంతం బూరుగుపాడు స్కూల్ 38 పిల్లలకి ఒక్క టీచర్ పై భారం వదిలేసి చదువు చెప్పకుండా డిప్యూటేషన్ పైరవి ఆర్డర్ పేరుతో దమ్మపేట మండలం మందలపల్లి పాఠశాలకు వర్క్ అడ్జస్ట్ కింద నియమించారని ఈ డిప్యూటేషన్తో ఆ ప్రాంత పాఠశాల పిల్లలు పరిస్థితి ఏంటని ప్రశ్నించారు వీరికి విద్యాబుద్ధులు అవసరం లేదా? వీరు ఏజెన్సీలోనే మగ్గిపోవాలా ?అడవిలోనే చదువు సంధ్య లేకుండా వీరు నష్టపోయిన పర్వాలేదా ?అక్కడ చదువుతున్న పిల్లలు వలస ఆదివాసి పిల్లలకి చక్కటి చదువు చెప్పాల్సింది పోయి డిప్యూటేషన్ పేరుతో వారికి అన్యాయము చేస్తున్నారని వారు విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు ఎ ఎస్ నాగలక్ష్మి టీచర్ కి ఇచ్చిన డిప్యూటేషన్ పైరవి ఆర్డర్ను రద్దు చేయాలని క్రమంగా మరికొందరు టీచర్లుకి ఇచ్చన డిప్యూటేషన్ ఆర్డర్లను రద్దు చేయాలని డిప్యూటేషన్ పై ఇతర స్కూళ్లకు పంపిన ఉపాధ్యాయులను యధావిధిగా వారు గతంలో పనిచేస్తున్న పాఠశాలలకే పంపించాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా అధికారులు అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయకపోతే విద్యార్థులతో న్యాయపోరాటం చేయడానికి సిద్ధమని ఉద్యమం చేయడానికి సిద్ధమని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లు దొర డివిజన్ సభ్యులు రేసు ఆదినారాయణమూర్తి సోడి సాయి చంద్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.